GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 21 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పేదల కలల సాకారం వైపు ఇందిరమ్మ ప్రభుత్వం పయనం..



2లో

- మంత్రి పొంగులేటి
- వెంగళరావు సాగర్ పునరుద్ధరణకు 33 కోట్లు..
- వెంగళరావు సాగర్ ప్రాజెక్టు గిరిజనులకు జీవనాధారం..
- గత ప్రభుత్వ పాలకులు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణను విస్మరించారు.
- రైతుల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది..

## నక్షత్ర తాబేళ్ల విక్రేతపై కేసు

శేరిలింగంపల్లి, జూన్ 20: నక్షత తాబేళ్లు విక్రయించేందుకు యత్నించిన ఒకరిని అరెస్టు చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. మణికొండ సాయిరాంనగర్ ప్రాంతంలోని న్యూ బ్లే స్టార్క్ అక్వేరం షాపు నిర్వహించే చెరుకుల బాలస్వామి(40) నక్షత్ర తాబేళ్లు అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఓటీ, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు.

## విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలి

మామిళ్లగూడెం, జూన్ 20 : విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి విపత్తుల నిర్వహణపై ఎన్డీఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో శుక్రవారం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో మూడు నెలలపాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు స్టేషన్‌లో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వరద ప్రభావిత, ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్లను ముందుగా గుర్తించాలని, అవసరమైతే ప్రైవేటు ఫంక్షన్ హాళ్లను కూడా సెంటర్లుగా ఏర్పాటు చేసేందుకు మ్యాపింగ్ చేసి సోమవారం నాటికి వివరాలు అందించాలని ఆదేశించారు. వరద హెచ్చరికలు రాగానే జిల్లాలో హెలికాప్టర్ అందుబాటులో పెట్టుకోవాలని, బోట్లు, రోప్, లైఫ్ జాకెట్స్, మైకులు, లైట్లు, జేసీబీ, క్లీనింగ్ పరికరాలు అందుబాటులో ఉంచాలన్నారు.

## గంజాయి అక్రమ రవాణా.. నిందితుల అరెస్టు

- ఒడిశా, మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా
- పట్టుబడిన పాత నేరస్తుల ముఠా
- ఇద్దరిపై పెండింగ్‌లో నాన్‌బెయిల్ వారెంట్స్
- 166 కిలోల గంజాయి స్వాధీనం

8లో



# పేదల కలల సాకారం వైపు ఇందిరమ్మ ప్రభుత్వం పయనం..




**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 20**

పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అశ్వరావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మరియు ములకలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో 130 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నునావత్ పార్వతి %ఎ/శీ% నాగేశ్వరరావు ఇందిరమ్మ,ఇంటి పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అట్ల లక్ష్మి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ నిర్వహించారు. ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పుష్పలత ఇందిరమ్మ ఇంటి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం ఐదు హై లెవెల్ బ్రిడ్జి పనులు చంద్రుగొండ మండలం సీతాయి గూడెం 2/కి. మీ వద్ద 3.20 కోట్లు, అన్నపురెడ్డిపల్లి మండలం కంపగూడెం గ్రామం 1/0 కి. మీ వద్ద 3.25 కోట్లు, ములకలపల్లి మండలం చింతలపాడు 3/4 కి. మి వద్ద 2.10 కోట్లు మరియు ములకలపల్లి మండలం పాతూరు గ్రామం 0/400 కి. మి వద్ద 1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసేందుకు గాను మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. దీనిలో భాగంగా అశ్వరావుపేట నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఈ గిరిజన ప్రాంతానికి 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. తిప్పనపల్లి గ్రామంలో 130 ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో 75 పైగా ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని, మిగిలిన ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టాలని లబ్ధిదారులను మంత్రి కోరారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా, ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసిందన్నారు. రైతు భరోసా పథకం కింద ఇటీవల తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు మంత్రి చెప్పారు. పేదల సంక్షేమానికై ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వేస్తుందని అన్నారు. చంద్రుగొండ మండలంలోని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణకు 33 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టు మరమ్మత్తులు, సర్క్యులర్ బీచ్ నిర్మాణం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 2019 వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న ఈ ప్రాజెక్టు సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు జీవనాధారం అని అన్నారు. గత ప్రభుత్వానికి ఈ గిరిజన ప్రాంతం ఇందులోని పంట పొలాలు కనిపించలేదని, పెద్ద పెద్ద ప్రాజెక్టులు వైపే చూసింది కానీ, కనీసం ఆలోచన లేకుండా వెంగళరావు ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కృషితో ఈ ప్రాజెక్టుకు జీవం పోసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రాజెక్టులకు గౌరవం ఇవ్వని వారి పాలనతో పోలిస్తే ప్రజల ఆశయాలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ఈ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మంత్రి చెప్పారు. ఈ పర్యటనలో హౌసింగ్ పిడి శంకర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు మరియు జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా మండల రాధాకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు మండల్ రాధాకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు సఫిల్గుడాలోని బలరాం నగర్ లో ఘనంగా నిర్వహించారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ రాధాకృష్ణ యాదవ్ కు పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు బద్దుల మురళి కృష్ణ యాదవ్, ఉపేందర్ రెడ్డి, నాయుడు, రాజన్, బబ్లు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని అఖినేపల్లి మల్లారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆవిరి సూరిరావు అనే వ్యక్తి కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీ లక్ష్మీనరసింహ దత్తసేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఈశ్వర్ చంద్ తెలుసుకొని శుక్రవారం ట్రస్ట్ సభ్యులు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్యం వివరాలను అడిగి తెలుసుకొని 50 కేజీల బియ్యం,5 కేజీల వంట నూనెను ఆర్థిక సాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మండల అధ్యక్షుడు నూతులకంటి ఈశ్వర్ చంద్, ట్రస్ట్ సభ్యులు నన్ను బోయిన సాంబయ్య,నూతులకంటి గౌరీ శంకర్,జై భీమ్ రామ్మోహన్,రవి పాల్గొన్నారు.

## కలెక్టర్ దత్తత తీసుకున్న విద్యార్థి కళాశాలలో ప్రవేశం

**సంస్థాన్ నారాయణపురం, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కంకణాల గూడెం గ్రామపంచాయతీ శేరిగూడెం గ్రామానికి చెందిన దేవరకొండ భరత్ చంద్ర విద్యార్థి గత సంవత్సరం పదవ తరగతిలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు దత్తత తీసుకోవడంతో విద్యార్థి ఉత్తీర్ణత పొంది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవడంతో కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి విద్యార్థిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దత్తత తీసుకున్న విద్యార్థి మా కళాశాలలో ప్రవేశం చేసుకోవడంతో ఇంటర్మీడియట్ విద్యను రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవాలని విద్యార్థికి సూచించారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ మంగ్యా నాయక్, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# రైతు భరోసా అకౌంట్లను హెూల్డ్ లో పెట్టొద్దు

**- కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సాగుకు అండగా ఉండాలని లక్ష్యంతో చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా రైతుల ఖాతాల్లో జమ అయిన డబ్బులను ఓల్డ్ లో పెట్టొద్దని కోరుతూ శుక్రవారం కల్వకుర్తి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయకుమార్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయత్రి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యవసాయ సేద్యానికి ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దన్న ఉద్దేశంతో పంటల పెట్టుబడిగా రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి ఎకరాకు రూ.12వేలు వారి అకౌంట్లలో తమరి బ్యాంకుల ద్వారా నిధులు వేస్తే మీరు పాత బకాయిల పేరిట వారికి ఇవ్వకుండా రైతుల అకౌంట్లను హెూల్డ్ లో పెట్టడం సరికాదన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో పెట్టుబడి డబ్బులు లేక వ్యవసాయం మానేసే పరిస్థితి కొందరికి ఉంటే మరి కొందరు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకోని ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. ఇలా అయితే వ్యవసాయం రంగం అభివృద్ధి ఎలా చెందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ



కాబట్టి రైతులను అప్పుల పాలు చెయ్యొద్దనే ఉద్దేశంతో రైతులకు నేరుగా అకౌంట్ల ద్వారా నిధులు ఇస్తుంటే బ్యాంకు అధికారులు సహకరించక పోతే ఎలా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైన పాత బకాయిల పేరిట అకౌంట్లను హెూల్డ్ లో పెట్టకుండ.. పెట్టిన వాటిని హెూల్డ్ నుంచి తీసి సకాలంలో రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్య కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ రాజు, మార్చాలా గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జంగయ్య, పాండు,పవన్ తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు


**క్రైమ్ మిర్రర్,మంగపేట:** అర్హులైన ప్రతి ఒక్కరికి మంత్రి సీతక్క సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకి ముగ్గులు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో మంజూరు కానీ పేదవాడి సొంతింటి కలని నేడు మంత్రి సీతక్క నెరవేరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.మొదటి విడతలో అకినేపల్లి మల్లారం గ్రామ పంచాయతీకి పదమూడు ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే మరో విడతలో అర్హులైన పేదలందరికీ పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంత్రి సీతక్క సహకారంతో మంజూరు అవుతాయని అర్హులైన వారు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు గృహ నిర్మాణ



శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, కటుకూరి శేషయ్య,చేట్టిపల్లి నర్సింహారావు, రవి, సాంబశివరావు, రాజు,పూలమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది చెట్టిపల్లి వెంకటేశ్వర్లు,ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిర్మల ఆసుపత్రిలో 4 కేజీల కణితిని తొలిగించిన వైద్యులు

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరి పట్టణ కేంద్రంలోని నిర్మల ఆసుపత్రిలో జమీలపేట గ్రామానికి చెందిన రాణి అనే మహిళకు 4 కేజీల కణితిని డాక్టర్ ప్రశాంత్ కుమార్ ,డాక్టర్ మధు కుమార్, డా. ఆర్.దివిజ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స చేసి కణితిని తొలిగించారు. ఆపరేషన్ అనంతరం రాణి కుటుంబ సభ్యులు నిర్మల హాస్పిటల్ వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు .



## ఎర్నేని బాబు ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జన్మదిన వేడుకలు

**కోదాడ జూన్ 20 ( క్రైమ్ మిర్రర్)** కోదాడ: అభివృద్ధి ఆశయంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కారింగుల అంజి గౌడ్ పాల్గొని ప్రభుత్వ హాస్పటల్ నందు రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ… వేలకోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని కోరారు కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కందుల కోటేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు,విద్యాసాగర్,నల్లజాల శ్రీనివాసరావు, కొంతం శ్రీనివాసరెడ్డి,బాగ్దాద్,యాదగిరి, వంటిపులి శ్రీను రమ, నెమ్మది దేవమణి,రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలి -ఏబీవీపీ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పరిధిలోగల ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్న ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం కల్వకుర్తి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఆర్టీఏ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫిట్నెస్ లేని బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి వారి ప్రాణాలతో చెలగాటమాడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనుకోని ప్రమాదాలు జరగకముందే అలాంటి బస్సుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నగర కార్యదర్శి అక్కి వంశీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, నాయకులు శివరాం, సాయి, చరణ్, తదితరులు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో... కామ్రేడ్ వై.తారక్ వర్ధంతి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ వ్యవస్థాపకులు కామ్రేడ్ వై.తారక్ వర్ధంతి, యూనియన్ డే ను శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ప్రజల భాగస్వామ్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో యూనియన్ వ్యవస్థాపకులు వై .తారక్ చిత్రపటానికి ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ కల్వకుర్తి ఏ డి బి కార్యదర్శి పరశురాం, ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ కార్యదర్శి వేదావతి, వెల్దండ ఎస్బిఐ యూనియన్ కార్యదర్శి వి.రాజు లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు నిత్యవసర సరుకులను, పండ్లను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యదర్శులు పరశురాం, వేదావతి, వి.రాజులు మాట్లాడుతూ.. వృద్ధులకు ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్బిఐ స్టాఫ్ యూనియన్ సభ్యులు కార్తిక్, సతీష్, కిరణ్, నరేష్, రవి, వెంకటేశ్వర్లు, స్వరూపా, శ్వేత, గాయత్రీ, సాయికృష్ణ, వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్య, ఓల్డ్ ఏజ్ హెూమ్ కో-ఆర్డినేటర్ పద్మ, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ పరమేష్, వృద్ధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పుణ్యక్షేత్రాల దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజ్ రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అతి తక్కువ ఖర్చుతో పుణ్యక్షేత్రాల సందర్శన కోసం ప్రత్యేక బస్సులను నడుపుతుందని రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ బాసర, జాన్కంపేట్ లక్ష్మీనరసింహస్వామి, సారంగాపూర్ హనుమాన్ టెంపుల్ ఆలయాల దర్శనమునకు ప్రత్యేక ప్యాకేజీ తో బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండే ప్యాకేజీలో పెద్దలకు 800 రూపాయలు, పిల్లలకు 440 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సికింద్రాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఏ శ్రీధర్ పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 995922 6147, 80961 81859 సంప్రదించాలని తెలిపారు.

## ఆషాడ మాస బోనాలకు దేవాలయాలకు నిధులు కేటాయించాలని మంత్రి కొండ సురేఖకు వినతి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** రాబోయే ఆషాడమాస బోనాల పండుగకు మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలకు నిధులు ఎక్కువగా కేటాయించాలని, నూతన దేవాలయాలకు కూడా నిధులు కేటాయించాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నాలుగో అంతస్తులో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గంలోని పెద్ద దేవాలయాలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనే దేవాలయాల్లో రంగము పోతురాజుల వీరంగం చేసి దేవాలయాలకు అధిక నిధులు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. దీనికి అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# నవదుర్గ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం

**- అందరికీ ధన్యవాదములు తెలిపిన రవీందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో నవదుర్గ ఫీలింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నవదుర్గ ఫిలిం స్టేషన్ ప్రొప్రైటర్ ఎనగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన పెట్రోల్ అందించడమే లక్ష్యంగా నవదుర్గ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు అయిత ప్రకాష్ రెడ్డి, మహాదేవపూర్ ఎంపీపీ రాణి బాయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ రెడ్డి, తులసి మహేష్, రత్న మహేష్ రెడ్డి, చిన్నోళ్ళ రాములు, ఓడేటి లక్ష్మారెడ్డి, ముల్కల సాంబశివారెడ్డి, చల్ల మహేష్, చల్ల బాబు, మనీష్, ఓడేటి రాజయ్య, ముల్కల శ్రీనివాస్, మరియు



టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా జానకి రాములు

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరి పట్టణంలోని తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్. రి.నెం. 621/2014 భువనగిరి డివిజన్ ఎన్నికలు వైయస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె చంద్రయ్య కంపెనీ ప్రెసిడెంట్ పి ఆనంద్ బాబు కంపెనీ జనరల్ సెక్రెటరీ జి బీచుపల్లి, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ జె. నర్సింహా జిల్లా అధ్యక్షులు ఎమ్మార్ రవీందర్ జిల్లా కార్యదర్శి బి రాజేశ్వర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వి మల్లేశం జిల్లా మహిళా ప్రతినిధురాలు వై స్వరూప వీరీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా పి జానకి రాములు, కార్యదర్శిగా పి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి చిన్న, వైస్ ప్రెసిడెంట్ గా కే యాదగిరి, జాయింట్ సెక్రటరీగా ఎం లింగస్వామి, ట్రెజరర్ గా ఎం లింగయ్య మహిళా రిప్రజెంటేటివ్స్ గా వి గౌతమి మరియు పి ప్రేమలత. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పి శివ మరియు వి నవీన్ ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా కంపెనీ నాయకులు మాట్లాడుతూ నూతనంగా కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు.వారు సంఘం



యొక్క బలోపేతం కోసం పనిచేయాలని,మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని మహనీయులు అడుగుజాడల్లో నడవాలని వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. అదేవిధంగా రాజ్యాంగ ఫలాలు పొందుతున్న ఉద్యోగులు అందరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.

# సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల కౌలువేలంపాటలు



**కోదాడ జూన్ 20 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ తమ్మర గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ భూముల కౌలు వేలం పాటలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి తుమ్మల వెంకట చలపతి దేవాలయ కమిటీ చైర్మన్ బత్తినేని వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు సందర్భంగా జరిగిన పాటలలో తోట దగ్గర 3 ఎకరాలు తూమాటి రామయ్య 1,32,000 కు పాడడం జరిగింది. అలాగే 6 ఏకరాలు సామినేని వెంకటేశ్వర్లు 2,69,000 వేలకు, సామినేని వెంకటేశ్వర్లు 2 ఎకరాలు తోట బీడు1,07,000 కు, ఒక ఎకర ము రావి కుంట చేను షేక్ రియాజ్ 33,000 వేల రూపాయలకు, రెండున్నర ఎకరాల మాగాణి షేక్ హుస్సేన్ 1,06,000 రూపాయలకు పాడుకోవడం జరిగినది .ఇట్టి భూమి రెండు పంటలు రైతులు కౌలుకు చేసుకోవచ్చు కార్యక్రమంలో మూడో వార్డు మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల రాధాకృష్ణ , రైతులు బొల్లు ప్రసాద్, కనకాల శ్రీధర్, బొల్లు నరేష్, కిరణ్ రెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, తూమాటి రామయ్య శ్రీనివాసరావు సామినేని సుబ్బారావు ,జానిమియా పాల్గొన్నారు

# ఈర్ల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కోదాడ, జూన్ 20( క్రైమ్ మిర్రర్):** కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శుక్రవారం కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఈర్ల సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ఉత్తంకుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ మండలానికి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారని కొనియాడారు గణపవరం గ్రామంలో మేళ్లచెరువు రోడ్డు నుంచి గ్రామాల్లోకి రావడానికి ఇరువైపులా తారు రోడ్డు నిర్మించి ప్రజలకు సుఖమైన ప్రయాణాన్ని అందించారని తెలిపారు అలాగే జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలందించాలని భగవంతుడు వారికి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయన ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున బాణాసంచి కాల్చారుఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, గణపవరం గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు తొగర్రాయి వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయుని వెంకటేశ్వరరావు రామలక్ష్మి పురం గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పుల సాగర్ రెడ్డి ఎర్రవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే లతీఫ్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల సుభాష్ రెడ్డి వేమూరి మధు లిక్కి గురవమ్మ వెంకటయ్య, బండి చిన్నకోటయ్య, బండి సత్యం ,కాసాని శ్రీనివాసరావు పిడమర్తి బిక్షాలు, పిడమర్తి వెంకట్రావు,మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి కాసాని శ్రీనివాసరావు, నల్లబండగూడెం మాజీ సర్పంచ్ యలమర్తి, సుశీల బెంజిమెన్ ,శరభయ్య దొరకుంట మాజీ సర్పంచ్ గద్దె వెంకటేశ్వర్లు, పిడమర్తి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం...

**దేవరకొండ టౌన్ జూన్ 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం రోజు ముదిగొండ షెడ్యూల్ ట్రైబ్ అడ్వాన్స్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్ నందు బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ అనురాధ మాట్లాడుతూ ..బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మేనరికపు వివాహాల వల్ల పుట్టబోయే పిల్లలకు జరిగే పరిణామాలు, సేఫ్ టచ్ ,అన్ సేఫ్ టచ్, న్యూట్రిషన్ లోపం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, పిల్లలు ఫోన్ ఉపయోగించడం వల్ల వచ్చే సమస్యలు , ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ ఉపయోగించుకునే విధానం మరియు హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి.. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత మొదలగు విషయాల గురించి తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో సంబంధిత సూపర్వైజర్ డి చిట్టెమ్మ , ఐసీపీస్ జె అంజలి, పల్లె దాక్టర్ సోనీ, ఏ ఎన్ ఎం పార్వతి, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, కిశోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# యోగా అవగాహన సదస్సు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల చిట్యాల లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు. యోగ మానవాళి కి గొప్ప వరం, మెడిటేషన్ తో మానసిక ప్రశాంతత- ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు తేదీ 20-06-2025 శుక్రవారం. యోగ, మెడిటేషన్ చేయడం వల్ల ప్రతి విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ మండల కేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యార్థులచే, యోగా కార్యక్రమాలు చేయించడం జరిగింది కొన్ని రకాల ట్రిప్స్ ఆసనాలు వేయించి మెడిటేషన్ చేయించారు. పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ 15వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రేపు జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిట్యాల లో ఈ యొక్క యోగ కార్యక్రమాలు ఉదయం 9 గంటలకు చేయడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరూ పాల్గొని విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సూచనలు సలహాలు తెలిపారు. యోగా మెడిసిన్ చేయడం సంతోషకరమని, మనసును తన ఆధీనంలోకి తీసుకురావడమే మెడిటేషన్ అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామం టీచర్ జానకి గారిచే చే వామప్, యోగాసనాలు వేయించడం జరిగింది. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వారా ధ్యానం మరియు ఉచ్వాస నిశ్వాసలను చక్కగా పొందుతారు. శారీరక మరియు మానసిక బలహీనత నుండి విముక్తి చెందుతారన్నారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొనే శక్తి యోగ, మెడిటేషన్లకు ఉన్నదని, విద్యార్థులు చదువులలో రాణించాలంటే ప్రతినిత్యం యోగా మెడిటేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు పాఠశాలల ఉపాధ్యాయులు మరియు చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొనేటి యాదగిరి, , మేడ బోయిన శ్రీను, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# చౌటుప్పల్‌లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

**యాదాద్రి భువనగిరి,( క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ప్రాంత పరిధిలో గత 30 సంవత్సరాలుగా డిగ్రీ కాలేజీ లేక ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజలు విద్యకు దూరమవుతూ ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఈ రాష్ట్రాన్ని పాలించిన పాలకులు ఈ ప్రాంత అభివృద్ధి గురించి పట్టించుకోలేదు హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో డిగ్రీ కాలేజీ కట్టించలేదు మరి ఇప్పటికైనా మునుగోడు నియోజకవర్గానికి అభివృద్ధి పదంలో నడిపిస్తున్నామని ప్రగల్భాలు పలికే ప్రభుత్వ పెద్దలు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగా కావస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గురించి పట్టించుకోకపోవడం బాధాకరం ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల భవిష్యత్తులో ఈ ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

## పద్మ పాని సొసైటీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండలం లోని ఒడ్డెరర్ కాలనీలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు.రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ , ఏ ఎన్ ఎం , రజిత, 'సూపర్ వైజర్' శారద,నరేందర్. ఆశలు అరుణ సరిత పద్మపాణి సూపర్ వైజర్ సుదర్శన్, లింక్ వర్కర్స్ సమీరా, పద్మ. గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక కా,మేకల లింగయ్య స్మారక భవనంలో శుక్రవారం నాడు జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ జీవో నెం 7 ప్రకారం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తమ పారదర్శకత ను నిరూపించుకోవాలని కోరారు. ఇండ్ల లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీ లు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని, వాటిని క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలన చేసి, బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల పంపిణీ లో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు భాధ్యతలు వహించాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేయవలసిధ్న వస్తుందని ఆయన హెచ్చరించారు. అవిశెట్టి



శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, కల్లూరి కుమారస్వామి,నెలికంటి నర్సింహా, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి, పంది నరేష్, మెట్టు నర్సింహా, గుడిసె లక్ష్మినారాయణ, కందగట్ల గణేష్, కోనేటి రాములు, నకిరేకంటి రాములు మాదరబోయిన వెంకన్న పాల్గొన్నారు.

# దేశంలో ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు రాహుల్‌గాంధీ.!

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!**

**ఏక్ మామిడిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...!**

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని చెప్పారు. దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు



రాహుల్‌గాంధీ అని తెలిపారు. ముందుగా పి ఎస్ సి ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ గీత సింగ్, గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఏక్బాల్,డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు రఫీ,సుభాన్ రెడ్డి,రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లా రెడ్డి, ప్రభాకర్,శ్రీనివాస్,కలిసి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పగిలిన త్రాగు నీటి పైప్..వాటర్ వాషింగ్ గా మారిన లీకేజ్.



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** త్రాగునీటి పైప్ పగిలి గంటల కొద్ది నీరు వృధాగా పోతున్నా, అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవటం లేదు. ఇక వివరాల లోకి వెళ్తే కనగల్ నుండి చండూర్ వెళ్లే మార్గంలో, రోడ్డుకు పక్కనే త్రాగు నీటి పైప్ పగలడంతో, దాదాపు రెండు గంటల నుండి పెద్ద ఎత్తున నీరు, ఎగిసి పడుతూ, రోడ్డు వెంట త్రాగు జలం వృధాగా పోతుంది. గంటల కొద్ది నీరు వృధాగా పోతున్నా, అధికారులు మాత్రం తమకేమి పట్టదన్నట్లుగా, గాలికి వదిలేసిన తీరును చూపరులు విమర్శిస్తున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ, ఇలాంటి నష్టం వాటిల్లే సమయంలో అధికారులు ఏమి చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సుమారు 15 ఫీట్ల ఎత్తుకు ఎగిసి పడుతున్న, ఆ నీటి కింద వాహనాలు ఆపి, ఉచితంగా సర్వీసింగ్ చేసుకుంటున్నారు కొందరు. ఈ సంఘటన అధికారుల నిర్లక్ష్యాన్ని రుజువు చేస్తుందంటూ, అధికారుల ప్రవర్తనపై మండిపడుతున్నారు ప్రజలు. లీక్ అవుతున్న నీటి ప్రవాహం కింద, ఎటిఎం మిషన్లలో డబ్బులు వేసే వాహనం ఎంచక్కా స్నానం చెయ్యటం అధికారుల ఉద్యోగ బాధ్యత తెలుస్తుందని అనుకుంటున్నారు..వెంటనే ఉన్నత అధికారులు స్పందించి నీటిని అదుపు చేసే ప్రయత్నం చెయ్యాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# శంకర్ పల్లిలో ఆర్ అండ్ బి అధికారుల జాడ ఎక్కడ

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రామంతాపూర్ గేట్ నుండి హుస్సేన్ పూర్ గేట్ వరకూ పది కిలోమీటర్ల రోడ్డు వేశారు. ఏడు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు రోడ్డుకు క్రాస్ పెయింటింగ్ లేదు సైడ్ బ్యాలెన్స్ లేదు మూలమలుపుల వద్ద గత ఏడేళ్ల నుంచి ఎన్నో ప్రమాదాలు జరిగినా ప్రయాణికులను పట్టించుకున్న పాపాన పోలేదు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే కాలే యాదయ్య కు ఈ రోడ్డు కనిపించలేదా అని వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



# చొప్పదండి ఎమ్మెల్యే సతీమణి ప్రథమ వర్ధంతి

**యువసేన స్వచ్ఛంద సేవ సంస్థ ని వృద్దులకు అన్నదాన కార్యక్రమం**

**రామడుగు, (క్రైమ్ మిర్రర్):** చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు డా” మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపాదేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలోని స్పందన యువసేన స్వచ్ఛంద సేవ సంస్థ లోని వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి జవ్వాజి హరిష్, దేశరాజుపల్లి గ్రామ సర్పంచ్ కోల రమేష్ , మాజీ ఎంపిపి వీర్ల నర్సింగరావు, జిల్లా ప్రదాన కార్యదర్శి పంజాల శ్రీను, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పిండి సత్యం రెడ్డి, శుక్రోద్ధిన్, ఎల్లమల క్రిష్ణ, శంకరయ్య, భువన్ కూమర్, అమిరిశెట్టి సుదాకార్, ఎల్కపెల్లి లచ్చయ్య, భరత్, కటుకం మనీష్, వర్ధన్ తదితరులు పాల్గోన్నారు.

# గ్రంధాలయ నూతన భవన నిర్మాణ పనుల్లోనాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలి

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాలలో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ శంకుస్థాపన చేసి ఆరు నెలలు కావస్తున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు ముందుకు సాగడంలేదన్నారు. నిర్మాణ పనులలో నాసిరకం మెటీరియల్, ఇసుక వాడుతున్నారని ఆరోపించారు. స్కూల్ ప్రారంభం కావటం వల్ల పాఠకులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని నిర్మాణం వేగవంతంగా చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, మల్లబోయిన బాలయ్య పాల్గొన్నారు.





## అనాథాశ్రమానికి రూ1 లక్ష అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 20 (క్రైమ్ మిర్రర్) :** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు సమాజాభివృద్ధికి చేయగలిగినంత కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. మూసాపేట హెచ్పి రోడ్ లోని సాయి సేవా సంఘం ఆహ్వానం మేరకు అనాథ పిల్లల ఆశ్రమంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటలు, కళలు, వివిధ నృత్యాల్లో తమ ప్రతిభ పాటవాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ చిన్నారుల క్రమశిక్షణ అహుతులను విశేషంగా ఆకట్టుకుంది. సాయి సేవా సంఘం చిన్నారులను తీర్చిదిద్దుతున్న విధానాన్ని రమేష్ అభినందించారు. అనాధ పిల్లల పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పరిస్థితులపై చెలించిన రమేష్ తనవంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అప్పటికప్పుడే ప్రకటించారు. దీనిపై ఆశ్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. వారు రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ ప్రతినిధులు ప్రదీప్, అరుణ, సుశీల, నాయకులు లక్ష్మయ్య, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్ పల్లి, జూన్ 20 (క్రైమ్ మిర్రర్) :** బాపట్ల జిల్లా, రేపల్లె మండలం, వడ్డి వారి పాలెం గ్రామం లోని సావిత్రి గణేష్ జిల్లా పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 43 సంవత్సరాల క్రితం అదే పాఠశాలలో తనతో పాటు చదివిన మిత్రులతో కలసి ఆనాటి మధుర స్మృతులను తలుచుకొని ఆనందంతో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ఆలింగనాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు కీర్తి శేషులు మహనటి సావిత్రి గణేష్ ఈ పాఠశాలను కట్టించారని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉద్యోగాలలో, వ్యాపారలలో, రాజకీయలలో మంచి విజయాలను సాధిస్తున్నారని, తాను ఈ పాఠశాలలో చదవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అని అన్నారు. అనంతరం ఈ సంవత్సరం సావిత్రి పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణులై 570 మార్కులకు కంటే ఎక్కువ వచ్చిన ప్రథమ, ధ్రుతీయ, తృతీయ విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ ఇండ్లు

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**క్రైమ్ మిర్రర్, పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఏదు మొట్లపల్లిలో ఎంపీడీఒ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ లాస్య శ్రీ తో కలిసి నూతనంగా నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు భూమి చేసిన ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు మంజూరు ఇవ్వకపోవడంతో నిరుపేదలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక 15 నెలలకే రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేశారని ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ రాబోవు రెండు సంవత్సరాల్లో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాల అందరికీ ఇండ్లు మంజూరు చేపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుముట్లపల్లి తాజా మాజీ సర్పంచ్, ఎంపిటీసీలు, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, మండల నాయకులు



కదారి తిరుపతి, స్థానిక నాయకులు మేక తిరుపతిరెడ్డి, అంజి, ఆకుల కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి రజిని కుమార్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

# దేవరకొండ ఎస్ బి ఐ ఆధ్వర్యంలో యూనియన్ డే వేడుకలు

**యూనియన్ డే వేడుకలు ఘనంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో**

దేవరకొండ టౌన్ జూన్ 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ నందు శుక్రవారం రోజు యూనియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వి టి , సీఎం ఫణిదర్ కామ్రేడ్స్ తో కలిసి యూనియన్ ఫ్లాగ్ ఆవిష్కరించి, వై తారక్ నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం స్కూలు విద్యార్థులకు 80 మందికి స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఎన్ వి టి మాట్లాడుతూ.... ఎంతోమంది యూనియన్ నాయకుల త్యాగఫలమే శుక్రవారం రోజు మనము మన హక్కులని సాధించు కుంటున్నామని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఉన్నత స్థాయికి చేర్చిన మహా నాయకుడు చిరస్మరణీయుడు యూనియన్ ఒక బుక్ ఆఫ్ ఇన్స్ట్రక్షన్స్ ఏర్పాటు చేసిన అమరజీవి అన్న తారక్ నాథ్ అన్న కి ఇవే మా నివాళులు. నేటి తరం నాయకులు వాటినీ అనుసరిస్తే చాలు మన యూనియన్




ఎప్పుడు ఉన్నత స్థాయిలో ఉంటుంది ముందుకు వెళుతుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పాండు నాయక్,ఎన్ వెంకటరామ్, చరణ్, శ్రీనివాస్, గోపాలకృష్ణ, శాంతా నాయక్, సాయి కిషోర్, శ్రీనయ్య ,వెంకన్న, మనిషా, స్వాతి , నీరజ, ఖాజా, వెంకట్ ,పవన్ నాయుడు, జయప్రకాష్, సాయి, అనుదీప్, బాలస్వామి, కుమార్, సురేష్, చంద్రబాబు, కే వి ఎం, వెంకట్, కోటేశ్వరరావు, చక్రపాణి, శ్రీకాంత్, రాజకుమార్, కలమ్మ, ప్రవీణ్, దేవరకొండ, చింతపల్లి, మల్లెపల్లి, నాంపల్లి, గుడిపల్లి, చెరుకుపల్లి ,పులిచెర్ల శాఖల కామ్రేడ్స్ పాల్గొన్నారు..

## చింతల్ డివిజన్ అభివృద్ధి మా లక్ష్యం


**కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ..**

**కుత్బుల్లాపూర్, జూన్ 20 (క్రైమ్ మిర్రర్) :** చింతల్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే మా యొక్క లక్ష్యమని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ అన్నారు. 128 చింతల్ డివిజన్ రోడమేస్త్రీ నగర్ బి లో రూ. 22 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో పాదయాత్రలో మా దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని, దానిలో భాగంగానే ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. సి సి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, నాక్ ఏఈ నాగరాజు, సీనియర్ నాయకులు శేఖర్ రావు, బస్వారాజు, షఫీ, షబ్బీర్, ఇస్మాయిల్, వాహబ్, నయీమ్, యూసఫ్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.



## క్రమ శిక్షణ తప్పితే వేటు తప్పదు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** క్రమ శిక్షణ లేకుండా పార్టీకి మంత్రి సీతక్కకు చెడ్డపేరు తీసుకోచ్చే వారిపై వేటు తప్పదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి హెచ్చరించారు.ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇప్పిస్తానని బిక్షంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాటూరి నాగయ్య డబ్బులు వసూల్ చేశాడని ఆరోపణలు



రావడంతో ఎంక్వైరి చేయించి పూర్తి ఆధారాలు ఉండటంతో అధిష్టానం నిర్ణయం మేరకు నాగయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్కకు, పార్టీకి చెడ్డపేరు తీసుకొస్తే ఎంత పెద్ద నాయకుడు అయినా అవినీతి పనులు చేస్తు ప్రజల దగ్గర డబ్బులు తీసుకున్న వారిపై కూడా కఠిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం నిర్వహించిన యోగ దినోత్సవ కార్యక్రమానికి మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో ధ్యాసాన్ని తిరుపతిరెడ్డి, చేవ్వ శ్రావణ్, లీల రవి నాయక్, ఇంద్రావత రవి నాయక్, మన్యం రవీందర్ రెడ్డి, లిక్కీ కృష్ణారెడ్డి, రాఘవేందర్ గౌడ్, ప్రభాకర్ చారి, నవీన్, బిజెపి నాయకులు మహిళలు స్కూల్ విద్యార్థులు యోగ మాస్టర్లు పాల్గొనడం జరిగింది.


(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బిజెపి అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే రత్నం, సామ రంగారెడ్డి, వాణి, మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత:

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణానికి చెందిన కార్ ఓనర్ %డ% డ్రైవర్ మహమ్మద్ ఇస్మాయిల్ అకాల మరణం చెందడంతో చిట్యాల కార్ అసోసియేషన్ సభ్యులు ఇస్మాయిల్ మృతికి సంతాపం తెలియజేస్తూ 17000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు . ఇక ముందు కూడా చిట్యాల కార్ అసోసియేషన్ తరపున వారి కుటుంబ సభ్యలకు అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కార్ అసోసియేషన్ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి, ఉపాధ్యక్షులు అమ రోజు వెంకన్న , కోశాధికారి నిరంజన్, ప్రధాన కార్యదర్శి విటల్, కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన శ్రీను, బూడిద శేఖర్, ఎస్.కె ఇబ్రహీం ,అమ్మ రోజు మదన్ , మేకల వెంకన్న ,ఎస్.కె జావేద్ ,జిట్ట వెంకన్న, జిట్ట దశరథ , పురం ప్రశాంత్ , ఉయ్యాల రాజు , పోకల ఉదయ్ , పిల్లి శ్రీకాంత్ ,ప్రసాద్ , జిట్ట సాయి, కర్రె లింగస్వామి, ఉయ్యాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు..



# రైళ్లలో చైన్‌స్నాచింగ్.. ఇద్దరి నిందితుల అరెస్టు

**రూ.2.98లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం**

మారేడ్‌పల్లి, జూన్ 20: రైళ్లలో చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి రూ. 2,98,000 విలువజేసే 29.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలను రైల్వే డీఎస్పీ జావెద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ జిల్లాకు చెందిన అభయ్ రాజ్‌సింగ్(28), అదే ప్రాంతానికి చెందిన మిథిలేష్ గిరి(20) వీరిద్దరూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరు స్నేహితులు కావడంతో నిత్యం మద్యం సేవించడం, జూదం, ధూమపానం చెడు అలవాట్లకు బానిసయ్యారు. వీరు సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు రైళ్లలో(4 కేసుల్లో) చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. శుక్రవారం



నిందితులు రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదస్థితిలో తిరుగుతుండగా.. రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా..చేసిన నేరాలను అంగీకరించారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రైల్వే పోలీసు సిబ్బందిని రైల్వే డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

# గంజాయి అక్రమ రవాణా.. నిందితుల అరెస్టు

జైల్లో దోస్తీ చేసి ఒడిశా నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా గంజాయి సరఫరా చేస్తున్న ఘరాన ముఠాను రాచకొండ ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఇందులో ఇద్దరు ప్రధాన సూత్రధారులు అయినప్పటికీ ఆయా పోలీస్‌స్టేషన్లలో వీరిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. పాత కేసుల్లో కోర్టుకు హాజరుకాకుండా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ తాజాగా రాచకొండ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ముఠా నుంచి రూ. 65 లక్షల విలువైన 166కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఎల్బీనగర్ సీపీ కార్యాలయంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర, అహ్మదాబాద్‌కు చెందిన వికాస్ బాబన్ సాల్వే 2022లో అలేర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 900 కిలోల గంజాయితో పట్టుబడగా నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. అదే జైల్లో ఒడిశాకు చెందిన మైక్ అలియాస్ రాహుల్‌తో పరిచయమైందని ఈ క్రమంలో జైలు నుంచి విడుదలైన వికాస్ పాత నేరస్థుడైన రంగనాథ్ యూరజన్ సాదేవ్, రైల్వే ఉద్యోగి నాందేడ్ సబ్‌డివిజన్‌లో నాలుగో గ్రేడ్ ఉద్యోగి సాగర్ గజానన ఖందేబారద్ అలియాస్ సాగర్, డ్రైవర్ అమోల్ నారాయణ బోరేలను ఒడిశాకు చెందిన రాహుల్‌కు పరిచయం చేయించగా వీరు ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్‌గిరీ నుంచి 166కిలోల గంజాయితో ఏపీ మీదుగా ఖమ్మం, సూర్యపేట్, ఓఆర్ఆర్, సంగారెడ్డి, జహీరాబాద్ మీదుగా మహారాష్ట్రకు వెళ్తుండగా ఓఆర్ఆర్ సమీపంలో ఎల్బీనగర్ ఎస్ఓటీ అదనపు డీసీపీ షకీర్ హుస్సేన్ నేతృత్వంలో ఎస్ఓటీ పోలీసులు స్థానిక హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ బృందంతో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా గంజాయితో వెళ్తున్న వాహనం పట్టుబడింది. కాగా ఇందులో అలేర్ పోలీస్‌స్టేషన్‌లో వికాస్‌పై, భద్రాచలం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రంగనాథ్‌పై నాన్‌బెయిల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠాను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి గంజాయితో పాటు కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించడంలో ప్రతీ ఒక్కరు కృషిచేయాలని సీపీ కోరారు.

# 'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

ఆలేరు,:స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నా రు. శుక్రవారం ఆలేరులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయ న మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం 18 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కాంగ్రెసను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆలేరును కంచుకోటగా నిలపాలని అభ్యర్థించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై పార్టీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రజాబలంతో 50 వేల మెజార్టీతో తాను ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. ప్రజా వ్యతిరేకతతో ఓడిపోయిన బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయ డం శోచనీయమన్నారు. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. ఆలేరు ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకూ తనను ఏమీ చేయలేరన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఆలేరు రాష్ట్రంలో రెండో స్థానంలో



ఉందన్నారు. ఇప్పటివరకు 3,500 ఇండ్లు, 10వేల మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశానన్నారు. చేనేత చేయూత పథకం ద్వారా మంజూరైన రూ.30లక్షల చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో మద ర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసగౌడ్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర రాజు, ఎజాజ్, నాయకులు ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, ఎగ్గిడి యాదగిరి, సముద్రాల సత్యం, కె.సాగర్‌రెడ్డి, ఆరె.ప్రశాంత్, గంధమల్ల అశోక్, బాలరాజు, శ్రీశైలం పాల్గొన్నారు.